ఎర్ర జెండా ముద్దుబిడ్డ కామ్రేడ్ బుగత సూరిబాబు

- మీ పోరాట స్ఫూర్తితో ప్రజా, కార్మిక పోరాటాలు కొనసాగిస్తాం...

- కార్మిక ముఠా జట్ల మేస్త్రీలు, వక్తలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: ప్రజా, కార్మిక సంఘాల నిర్మాణ పటిష్టత కోసం చివరి శ్వాస వరకు ఎర్రబాటలో పయనించిన కామ్రేడ్ బుగత సూరిబాబు శరీరానికే మరణం కానీ ఆయన ఆశయాలకు మరణం లేదని కార్మిక ముఠా జట్లు మేస్త్రీలు కొనియాడారు. ఎర్రజెండా ముద్దుబిడ్డ ఎర్ర సూరీడు అమరజీవి కామ్రేడ్ బుగత సూరిబాబు 5వ వర్ధంతి కార్యక్రమాలు శుక్రవారం ఉదయం సిపిఐ జిల్లా కార్యాలయం డి.ఎన్.ఆర్ అమర్ భవన్, విజయనగరం పి. డబ్ల్యూ మార్కెట్, డి.సి.ఎం.ఎస్ లలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా అమరజీవి కామ్రేడ్ బుగత సూరిబాబు చిత్రపటానికి నాయకులు, కార్మికులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ 48 ఏళ్ల పాటు కార్మికుల కష్టనష్టాల్లో అండగా నిలబడి ఎన్నో సమరశీల పోరాటాలు చేసి హక్కులు సాధించారు, అన్ని వర్గాల కార్మికుల శ్రమకి తగిన వేతనాల పెంపుదల కోసం కూలీ రేట్లు కోసం యాజమాన్యాలని ధీరోదాత్తంగా ఎదురొడ్డి పోరాడి సాధించిన కార్మికోద్యమ పోరాటయోధుడు అమరజీవి కామ్రేడ్ బుగత సూరిబాబు అని కొనియాడారు. కార్మిక హక్కుల కోసం చేసిన పోరాటాల్లో ఎన్నోసార్లు జైలుకి వెళ్ళిన విప్లవకారుడు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శిగా పి.డబ్ల్యు మార్కెట్ లో లోడింగ్ అన్లోడింగ్ చేస్తున్న కార్మికుల సమస్యల పై, ఒంటెద్దు బళ్ళు కార్మికుల సమస్యల పై, కాల్ గ్యాస్ డెలివరీ బాయ్ ల కార్మికుల సమస్యల పై పట్టణంలో ఒకే రోజు ఒకే సమయంలో 6 చోట్ల యద్ల బళ్ళతో రాస్తారోకో చేసిన పోరాటంలో పోలీసుల చేతుల్లో లాఠీ దెబ్బలు తిని జైలు జీవితాన్ని అనుభవించారు. యాజమాన్యం, పోలీసులు ఏకమై అప్పట్లో ఎన్ని కేసులు పెట్టిన భయపడని ఎర్ర సూర్యుడు అని కొనియాడారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యునిగా, విజయనగరం నియోజకవర్గ కార్యదర్శిగా విజయనగరం పట్టణంలో బుచ్చెన్న కోనేరు (మార్క్స్ నగర్), శాంతినగర్, పూల్ భాగ్ కోలని, డబుల్ కోలని, సి.ఆర్ నగర్ కోలనీ, పాల్ నగర్ లలో వందల ఎకరాల ప్రభుత్వ ఖాళీ స్థలాలను సిపిఐ నేతృత్వంలో ఆక్రమించి వందల మంది పేదలకు ఇళ్ళ స్థలాలను పోరాటాలు చేసి ఇప్పించిన పేదల నాయకుడు సూరిబాబు అని తెలిపారు. విజయనగరం జిల్లా పార్టీ కార్యాలయం అమర్‌భవన్ నిర్మాణం కోసం రాత్రింబవళ్ళు శ్రమించారని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షుడు గా గ్రామాల్లో తిరిగి విప్లవ గీతాలు పాడుతూ ప్రజలని చైతన్య పరిచేవారని తెలిపారు. అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శిగా, రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా బాధ్యతల్లో ఎందరో యువకుల్ని చైతన్యవంతంచేసి యువజన సమస్యలపై పోరాటాలు చేశారని అన్నారు. విజయనగరం పట్టణంలో విశాలాంధ్ర దిన పత్రికను సైకిల్ మీద ఇంటింటికి వేసేవారని తెలిపారు. జీవితంలో ఎన్ని ఆటుపోటులు, ఒడిదుడికులు ఎదురైన కుంగిపోకుండా తాను నిమ్మిన ఎర్ర జెండ, మార్క్సిజం, లెనినిజం, సిద్ధాంతం, ప్రజలు, కార్మికుల కోసం మెడలో ఎర్ర కండువాతో ఎర్ర బాటలో తన ప్రయాణం తుది శ్వాస విడిచే వరకు కొనసాగించారు. ఆయన ఆనారోగ్యంతో బాధపడుతున్నా లెక్కచేయకుండా చివరి వరకు కార్మిక సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమించారు. ఆయన 48 సంవత్సరాలు కార్మిక నాయకుడిగా నిస్వార్థంగా పని చేస్తూ సొంత ఇల్లు కానీ, ఎలాంటి ఆస్తిపాస్తులు కానీ సంపాదించుకోకపోయిన అంతకుమించిన ఆస్తి కార్మికుల గుండెల్లో ఓ సుస్థిరమైన స్థానాన్ని సంపాదించుకున్నారు. అంతేకాదు ఆయన పెద్దకుమారుడు బుగత అశోక్ నీ పార్టీకి అందించి త్యాగం చేశారని తెలిపారు. కామ్రేడ్ సూరిబాబు కుటుంబం కమ్యునిస్టు పార్టీకి అంకితం అయ్యారని వారి కుటుంబం గొప్ప త్యాగాల కుటుంబం అని కొనియాడారు. కార్యక్రమంలో బాయి రమణమ్మ, పొందూరు అప్పలరాజు, అప్పరుబోతు జగన్నాధం, బూర వాసు, కెల్ల సూర్యనారాయణ, చందక శ్రీను, పతివాడ శ్రీను, మజ్జి చిన్నా గనివాడ సురేష్, మురళి, అప్పన్న కార్మికులు హాజరయ్యారు.

జిల్లాలో ఎరువుల కొరత లేదు

- రైతులు ఆందోళన చెందవద్దు, - కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్

విశాలాంధ్ర-విజయనగరం: జిల్లాలో ఎరువులకు కొరత లేదని, సరిపడినంత స్టాకు సిద్ధంగా ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలిపారు. రైతులు ఆందోళన చెందవద్దని ఆయన కోరారు. రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, డిజిపి, ఇతర ఉన్నతాధికారులు వివిధ జిల్లాల కలెక్టర్లు, జెసిలతో శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ మేరకు మన జిల్లాలోని ఎరువుల పరిస్థితి, పంటల స్థితిగతులను వారికి కలెక్టర్ అంబేద్కర్ వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఖరీఫ్‌లో జిల్లాలో ఇప్పటివరకు 84,998 హెక్టార్లలో వివిధ పంటల సాగు జరిగిందని తెలిపారు. గత సంవత్సరంతో పోల్చినట్లయితే, ఈ ఏడాది ఇప్పటివరకు 11 శాతం అధికంగా సాగయ్యిందని తెలిపారు. గత సంవత్సరం ఇదే సమయానికి వివిధ పంటల యొక్క సాగు 71,684 హెక్టార్లతో జరిగిందని, 13.314 హెక్టార్లలో అదనంగా వివిధ పంటల సాగు జరుగుతోందని తెలిపారు. ప్రస్తుతం ఉన్నవివిధ పంటలకు గాను 36,740 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా, ఇప్పటివరకు 25,605 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా జరిగిందని చెప్పారు. ప్రస్తుతము మన వద్ద 2,339 మెట్రిక్ టన్నుల యూరియా, 1,330 మెట్రిక్ టన్నుల డిఏపి , రైతు సేవాకేంద్రాలు, ప్రైవేటు వ్యాపారుల వద్ద అందుబాటులో ఉందని తెలిపారు. ఈ నెలాఖరు లోపు 3,000 టన్నుల యూరియా అవసరం ఉంటుందని ప్రభుత్వానికి తెలియజేశామని, త్వరలోనే యూరియా వచ్చే అవకాశం ఉందని తెలిపారు. సమావేశంలో జెసి ఎస్.సేతు మాధవన్, వ్యవసాయశాఖ జెడి విటి రామారావు, మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ ఎన్.వెంకటేష్ పాల్గొన్నారు.

జానపద కళలను కాపాడాలి

విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్: జానపద కళాదినోత్సవం సందర్భంగా శుక్రవారం పట్టణంలోని కోట కూడలి నుండి పాత బస్టాండ్ వరకు కళాకారులతో ర్యాలీ జరిగింది. జిల్లాలోని కళాకారులు పాల్గొన్నారు. గిడుగు రామమూర్తి తెలుగు భాష, జానపద కళాపీఠం విజయనగరం శాఖ ఆధ్వర్యంలో కళా జాతర నిర్వహించిన ర్యాలీలో కళలు వర్ధిల్లాలని నినదించారు. ఈ సందర్భంగా కళాపీఠం అధ్యక్షుడు బద్రికూర్మారావు మాట్లాడుతూ నేడు తోలుబొమ్మలాట వంటి కళలు అంతరించి పోకుండా వాటిని కాపాడా లన్నారు. రాష్ట్రప్రభుత్వం, సాంస్కృతిక శాఖ, దేవాదాయ శాఖలు కళలను కాపాడుతూ కళాకారులకు ప్రోత్సాహం కల్పించాలని కోరారు. అనంతరం గంటస్థంభం, పాత బస్టాండ్ వరకు కళాకారులు ర్యాలీలో ప్రభుత్వ అవార్డు గ్రహీత సన్యాసమ్మ జముకుల కథాగానంచేసి కళాకారులకు వయసుతో పనేమిటని నిరూపించారు. తప్పెట గుళ్ళు, చెక్క భజనలు,కోలాటాలు,బుర్రకథ, బాలనాగమ్మ లోని పాత్రలో చింతా నాగేశ్వరరావు పాల్గొని ప్రదర్శనలతో అలరించారు. ముగింపు సభలో పలువురు కళాకారులను సన్మానించారు. కార్యక్రమంలో ధవళసర్వేశ్వరరావు ఎస్ కె.భాషా, పారినాయుడు,బాలిక లోకనాధం. సాహితీస్రవంతి కన్వీనర్ చీకటి దివాకర్, చీకటి చంద్రిక, విజయలక్ష్మి, రచయితలు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

పలు వార్డుల్లో మున్సిపల్ కమిషనర్ రామలక్ష్మి పర్యటన

విశాలాంధ్ర-బొబ్బిలి: మున్సిపల్ కమిషనర్ ఎల్. రామలక్ష్మి క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా మున్సిపల్ డీఈ కిరణ్ కుమార్ అసిస్టెంట్ ఇంజనీర్లు, ఈశ్వర గుప్తా,శానిటరీ ఇన్స్పెక్టర్ మురళి, పర్యా వరణ ఇంజనీరు సోమేశ్వర రావు,మరియు వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీలతో రాణి మల్లమ్మ దేవి పార్కు, గాంధీ బొమ్మ ఏరియా, ఆకులరెల్లి వీధి మరియు సంఘ వీధి ఏరియాలలో పర్యటించారు. రాణి మల్లమ్మ దేవి పార్కును పరిశీలించి పార్కులో మొక్కలను ట్రిమ్మింగ్ చేయించాలని, పార్కులో ఉన్న మరుగుదొడ్లకు నీటి సరఫరా ఏర్పాటు చేయాలని, మరియు పార్క్ బయట సుందరీకరణ పనులను చేయించాలని ఆదేశించారు. గాంధీ బొమ్మ ఏరియాలో తాగునీటి పైపులైన్ లీకేజీలను పరిశీలించి వాటిని వెంటనే అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గాంధీ బొమ్మ పరిసరాలలో చెత్తలను వేస్తున్నట్లుగా గుర్తించి వాటిని నిర్మూలించాలని ఆదేశించారు. ఆకుల రెల్లి వీధిలో జరుగుతున్న డీసిల్టేషన్ పనులను పరిశీలించి వారికి సూచనలు జారీ చేశారు.

కూటమి ప్రభుత్వ మోసాలను నిలదీయండి

మాజీ ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర-బొబ్బిలి : కూటమి ప్రభుత్వం మేనిఫెస్టో ను గుర్తుకు తెస్తూ నాయుడు కాలనిలో బాబు షూరిటీ-మోసం గ్యారంటీ కార్యక్రమం జరిగింది. రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పురపాలక సంఘం పరిధిలో గల 21వ వార్డు నాయుడు కాలనీలో బొబ్బిలి మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు పట్టణ వైసీపీ నాయకులతో కలిసి చంద్రబాబు చేసిన మోసాలను ప్రజలకు వివరిస్తూ చంద్రబాబు చేసిన మోసాలను నిలదీయాలని స్థానికులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు చోడగంజి రమేష్ నాయుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణరావు, నియోజకవర్గ ఇంటలెక్చువల్ విభాగం అధ్యక్షుడు బలగ సాయికృష్ణ, రుత్తల నాగేశ్వరరావు, బొబ్బిలి నియోజకవర్గ యువజన అధ్యక్షుడు బేతనపల్లి శంకర్రావు, జిల్లా మైనారిటీ అధ్యక్షుడు షేక్ అన్వర్ భాషా, వివిధ వార్డు ఇంచార్జ్ లు, వైసీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

లో-వోల్టేజ్ సమస్యలను తక్షణమే పరిష్కరిస్తాం

డి.ఈ త్రినాథ్

విశాలాంధ్ర-మెరకముడిదాం: మండలంలో ఇపిడిసిఎల్ గర్భం సెక్షన్ ఆఫీసులో డి.ఇ. పి.త్రినాథ్ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు ప్రజాప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు తాడ్డి సన్యాసినాయుడు మాట్లాడుతూ గర్భం సెక్షన్ ఆఫీస్ పరిధిలో ఉన్న గ్రామాల్లో సమస్యలను వివరించారు. దీనికి డిఇ పి.త్రినాథ్ స్పందించి వినియోగదారులతో డిపార్ట్మెంట్ వారు వినయంగా సమాధానం చెప్పాలని. గ్రామాల్లో లో-వోల్టేజ్ సమస్యను రాకుండా చేస్తామని రైతులకు వ్యవసాయ విద్యుత్ కలెక్షన్ల త్వరగా ఇస్తామని హామీ ఇచ్చారు. అలాగే పీఎం సూర్యా ఘర్ స్కీం పై సబ్సిడీ ఉన్నది కావున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. గర్భం సెక్షన్ ఆఫీస్ పరిధిలో బిల్ కలెక్టర్ లేరని తెలపగా బిల్ కలెక్టర్ ను నియమిస్తామని తెలిపారు. కార్యక్రమంలో భైరిపురం ఏఎంసీ చైర్మన్ తాడ్డి చంద్రశేఖర్, వైఎస్సార్ సీపీ మండల నాయకులు తాడ్డి వేణుగోపాలరావు, ఏడీఈ, ఏ.ఈ, గర్భం సెక్షన్ ఆఫీస్ తదితరులు పాల్గొన్నారు.

సంపద తయారీ కేంద్రం పరిశీలన

విశాలాంధ్ర-గుర్ల: మండలంలోని ఆనంద పురం గ్రామాన్ని డిఎల్‌పిఓ హేమ సుందర్ శుక్రవారం సందర్శించారు. చెత్త సేకరణ గురించి గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చెత్త సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. ఎంపీడీవో రవికుమార్, ఈఓపిఆర్డి అన్నపూర్ణ దేవి, పెద్దలు మీసాల అప్పలనాయుడు, పంచాయతీ కార్యదర్శి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కళాకారులను ప్రభుత్వమే ఆదుకోవాలి

కళాకారుల డిమాండ్

విశాలాంధ్ర-వంగర: ప్రపంచ కళాకారుల దినోత్సవ సందర్భంగా వంగర మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద మండలంలో ఉన్న కళాకారులు ప్రపంచ జానపద దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మండలంలో ఉన్న అన్ని గ్రామాల కళాకారులు చేరుకొన్న కళాకారులు పాటలు, పద్యాలు, డప్పు వాయిద్యాలతో మారుమ్రోగించారు. తాము కళాకారులుగానే జీవనం సాగిస్తున్నామని, ఏ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వాపోయారు. కళాకారులుగా పౌరాణిక నాటకాలు, వాయిద్యాలతో జీవనం గడుపుటకు దుర్భరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.కళాకారులకు బస్సు, ట్రైన్,రవాణా సౌకర్యం కల్పించాలని కోరారు. జానపద కళాకారులు అడుగున పడుతున్నట్లు పేర్కొన్నారు.ప్రభుత్వం కళాకారుల ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో పలు గ్రామాల జానపద కళాకారులు ఎ ఎస్ ఐ ప్రసాద్ పాల్గొనారు.

లోక్‌సభ అధ్యక్షుల ఎంపిక కమిటిలో కిమిడి నాగార్జునకు చోటు...

విశాలాంధ్ర-చీపురుపల్లి : లోక్ సభ అధ్యక్షులను ఎంపిక చేసే కమిటీలో చీపురుపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు జిల్లా డీసీసీబీ అధ్యక్షులు కిమిడి నాగార్జునకు చోటు దక్కడం పట్ల ఆయన వర్గీయులు హర్షం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ ను బలోపేతం చేసేందుకు లోక్ సభ అధ్యక్షులు నియామికం చేయడానికి అధ్యక్షులు ఎంపికకు సమన్వయకర్తలుగా విజయనగరం జిల్లా టిడిపి అధ్యక్షులు కిమిడి నాగార్జునను నియామకం చేస్తూ పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీచేసింది. ఈ మేరకు శుక్రవారం విజయనగరం తెలుగు దేశం పార్టీ కార్యాలయం నకు ఉత్తర్వులు వచ్చాయి. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం నుండి ప్రకటన వెలువడింది. తెలుగుదేశం పార్టీ లో లోక్‌సభ నియోజకవర్గం నకు అధ్యక్షులు నియమించటానికి సన్నాహాలు చేస్తుంది. ఒక్కో నియోజకవర్గం నకు ముగ్గురు సమన్వయకర్తలు గా ఏర్పాట్లు చేశారు.గుంటూరు లోక్ సభ నియోజకవర్గం సమన్వయకర్తలుగా మంత్రి ఫరుక్, శాసనసభ్యులు, మద్దిపాటి వెంకట రాజు, డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున ను నియమించినట్లు ఉత్తర్వుల పేర్కొనడం నాగార్జున వర్గాల్లో ఆనందం నెలకొంది. నియామకం జరిగిన వీరు ఆ లోక్‌సభ నియోజకవర్గంలో శాసనసభ్యులు, ముఖ్య నాయకులు, స్థానిక పార్టీ శ్రేణులతో పరిస్థితులు చర్చించి సమర్థత కలిగిన ముగ్గురు నాయకులను ఎంపికచేసి అధిష్టానానికి అందించడానికి చర్యలు చేపట్టవలసి ఉంటుంది. పార్టీ అధిష్టానం తన పైన నమ్మకంతో అప్పగించిన ఈ బాధ్యతను శతశాతం పూర్తి చేస్తానని ఈ సందర్భంగా నాగార్జున విలేకరులకు వివరించారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మార్వో కి వినతి

25న జరగబోవు చలో కలెక్టరేట్ జయప్రదం చేయండి

విశాలాంధ్ర-డెంకాడ: డెంకాడ మండలంలో ఉన్న విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులు ఎంఆర్ఓ ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు జె.రవికుమార్ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్న విద్యారంగ సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నాయని విమర్శించారు. మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలకు కనీసం ప్రహరీ గోడ కూడా నిర్మించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని విమర్శించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రహరీ గోడ లేకపోవడంతో పాములు, తేళ్లు ,జర్రెలు వంటివి కళాశాలలోకి వచ్చి విద్యార్థులకు ప్రమాదంగా మారుతున్నాయని తెలిపారు. తక్షణమే ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రహరీ గోడ నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. గతంలో నాడు నేడు నిధులు ఈ ప్రహరీ గోడ కోసం విడుదలయ్యాయని ప్రభుత్వం మారిన తర్వాత ఆ పనులు ఆగిపోయాయని తెలిపారు.అధికారులు చొరవ తీసుకొని ప్రహరీ గోడ నిర్మాణం చేయాలని కోరారు. ఇదే సందర్భంలో కళాశాలలో 200 మందికి పైగా విద్యార్థులు చదువుతుంటే నాలుగు మాత్రమే మరుగుదొడ్లు ఉన్నాయని అబ్బాయిలకు అవి కూడా అందుబాటులో లేకుండా పోయాయని విమర్శించారు. తక్షణమే మరుగుదొడ్లు నిర్మాణం చేయాలని కోరారు. మండలంలో ఉన్న విద్యార్థులకు పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ మరియు తల్లికి వందన నిధులు తక్షణమే విడుదల చేయా లని కోరారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పాదయాత్రలో ఇచ్చిన హామీ జీవో నెంబర్ 77 రద్దుచేసి పీజీ విద్యార్థులకు స్కాలర్షిప్స్ ఇవ్వాలని కోరారు. ఇదేవిధంగా రాజ్యాంగ విరుద్ధంగా కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన సర్కులర్ నెంబర్ 30/67/2025ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారం చేయాలని ఈనెల 25న జరగబోయే చలో కలెక్టరేట్ ని జయప్రదం చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. సమస్యల పరిష్కారం కోసం అధికారులు ప్రభుత్వం కృషి చేయాలని లేని పక్షంలో జరగబోవు రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి విద్యా యంత్రాంగం బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. సమస్యల పరిష్కారం చేయని యెడల అవసరమైతే రాష్ట్ర అసెంబ్లీని ముట్టడించాల్సి వస్తుందని హెచ్చరిం చారు. ఎమ్మార్వో ని కలిసిన వారిలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి పి రమేష్, జిల్లా కమిటీ సభ్యులు రమణ మరియు కళాశాల కమిటీ సభ్యులు వెంకటేష్, రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమిత భూములపై రెవెన్యూ కొరడా ...

- ప్రభుత్వ భూమి ఆక్రమణ తొలగింపు

- హర్షించిన బిరసాడ వలస ప్రజలు

విశాలాంధ్ర -వెంటాడ: మండలంలోని బిరసాడ వలస గ్రామంలో గల కోళ్ల ఫారం వద్ద ఆక్రమణలో ఉన్న ప్రభుత్వ భూమిపై రెవెన్యూ శుక్రవారం కొరఢా ఝుళిపించారు. కోళ్ల ఫారం ప్రారంభం నుండి ప్రభుత్వ భూమిని సుమారు 1.13 సెంట్లు ను ఆక్రమించుకుని చుట్టూ గోడను నిర్మించి అనుభవిస్తున్నారు. కోళ్ల ఫారం తో పాటు చుట్టుప్రక్కల మరో కొంతమంది సుమారు మూడు ఎకరాల 55 సెంట్లు భూమిని ఆక్రమించుకోవడంతో గ్రామస్తుల ఫిర్యాదు మేరకు రెవిన్యూ శాఖ తక్షణం స్పందించి తక్షణ చర్యలు చేపట్టి ఆక్రమణ లో ఉన్న గోడను జెసిబి సహాయంతో కూలగొట్టి ప్రభుత్వ భూమిని స్వాధీనపరచుకున్నారు. గ్రామ సరిహద్దుల్లో విలువైన ప్రభుత్వ భూములను కొందరు వ్యక్తులు అనధికారకంగా ఆక్రమించి ఉపయోగిస్తున్నారని ఫిర్యాదులు మేరకు ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ఆక్రమణలు జరగకుండా తగు చర్యలు చేపట్టి ప్రభుత్వ భూములను కాపాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు ఆర్ ఐ శ్రీనివాసరావు, వీఆర్వో అప్పలనాయుడు పాల్గొన్నారు.

జాతీయ లోక్‌అదాలత్‌లో ఎక్కువ కేసులు రాజీ అయ్యేలా చైతన్యపరచాలి

సీనియర్ సివిల్ జడ్జి శారదాంబ

విశాలాంధ్ర-రాజాం : సెప్టెంబరు 13 న జరుగనున్న జాతీయ లోక్ అదాలత్ లో రాజీకి అవకాశం ఉన్న కేసులు పరిష్కారమయ్యేలా న్యాయవాదు లు సహకరించాలని రాజాం మండల న్యాయ సేవా సంఘ అధ్యక్షులు, సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి కె. శారదాంబ విజ్ఞప్తి చేసారు. శుక్రవారం ఆమె రాజాం కోర్టు ఆవరణలో న్యాయవాదులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాజీకి అనుకూలమైన క్రిమినల్, సివిల్ కేసులు, ప్రీ లిటిగేషన్ కేసుల ఇరుపార్టీలకు లోక్ అదాల త్ ప్రాముఖ్యత, కలుగుతున్న ప్రయోజనాలు వివరించాలన్నారు. లోక్ అదాలత్ తీర్పు అంతిమ తీర్పు అని చెప్పారు. ఈ అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకునేలా చైతన్యపరచాలన్నారు. సమావేశంలో సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) శ్రీమతి సిహెచ్ హరిప్రియ, రాజాం బార్ అసోసియేషన్ కార్యదర్శి బి. తిరుపతి నాయుడు, ప్రభుత్వ న్యాయవాది పి.శ్రీనివాస్, న్యాయవాదులు కె. రమణమూర్తి, ఆర్. రామమూర్తి, జె.అప్పలనాయుడు, వైఎస్ శ్రీనివాస్, ఎన్. అప్పలనాయుడు, కె. కొండలరావు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వ పాలన...

ఎమ్మెల్యే లోకం నాగ మాధవి

విశాలాంధ్ర-భోగాపురం : ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వ పాలన సాగిస్తోందని ఎమ్మెల్యే లోకం నాగ మాధవి అన్నారు. ముంజేరు క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే లోకం నాగ మాధవి గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల ప్రజలు తమ సమస్యలను వివరించి, వినతి పత్రాలను ఎమ్మెల్యే మాధవికి సమర్పించారు. ప్రజల సమస్యలను ఓర్పుతో విని, వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు సూచనలు చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. తక్షణ సహాయం అందించడమే కాకుండా, దీర్ఘకాలిక పరిష్కారాలు చూపించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆమె తెలిపారు.

మందుబాబుల వల్ల చిరు వ్యాపారస్తుల ఇబ్బందులు...

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో తెర్లాం అడ్డు రోడ్డు జంక్షన్ వద్ద జాతీయ రహదారిపై పలు రకాల వ్యాపారాలు చేసుకున్న చిరు వ్యాపారస్తులు మందు బాబు నుంచి ఇబ్బందులు పడుతున్నామని విలేకర్లతో వాపోయారు. తెల్లవారి 10:00 గంటల నుండి మందుబాబులు మత్తుగా తాగి వారి షాపులు తెరవక ముందే షాపులు వద్ద తప్ప తాగి పడుకుంటున్నారనీ, మేమెంత చెప్పినా మానడం లేదనీ, మేము వ్యాపారం చేసుకునేది ఎలా అని మెడికల్ షాప్ కిరాణా షాప్ ఓనర్లు అంటున్నారు, అలాగే నిత్యం బస్‌స్టాప్ వద్ద బస్ కోసం ఎదురుచూసే ప్రయాణికులు కాలేజీకి వెళ్లే విద్యార్థులు ఆటోలకోసం వెయిట్ చేసే అన్నిరకాల చిరు వ్యాపారం చేసుకున్న వ్యాపారస్తులు ఈ మందుబాబుల నుంచి చాలా ఇబ్బందికరంగా మారుతుందని మా వ్యాపారాలు ఎలా నడుస్తా యో తెలియక ఇబ్బందిగా ఉందని ఇలా మందు తాగి షాపుకు అడ్డంగా పడుకుంటే మా దుకాణాలు గానీ మెడికల్ షాప్‌కి గాని ఎవరువస్తారని వ్యాపారస్తులు ఆవేదన చెందుతున్నారు.

జన శిక్షణ సంస్థాన్ ద్వారా ఉచిత శిక్షణ

విశాలాంధ్ర-గజపతినగరం: జన శిక్షణ సంస్థ విజయనగరం వారి ఆధ్వర్యంలో గజపతినగరం లో ట్రైనింగ్ సెంటర్ ను ఏర్పాటు చేశారు. ఈ సంస్థ ద్వారా పాప ఢ్, గరం మసాలా, పికిల్ తయారీ కోర్సులను రెండు నెలలపాటు ఉచిత శిక్షణ ఇస్తామని శిక్షణ అనంతరం కేంద్ర ప్రభుత్వ గుర్తింపు సర్టిఫికెట్ ఆసక్తిగల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జన శిక్షణ సంస్థ డైరెక్టర్ హరీష్ విలేకరులకు తెలిపారు. ఈ శిక్షణ రోజుకు మూడు గంటలు ఉంటుందని, 18 సంవత్సరాల నుండి 45 సంవత్సరాలు లోపు వారు అర్హులని అన్నారు. రిజిస్ట్రేషన్ కొరకు ఆధార్ కార్డు, పాస్పోర్ట్ ఫోటోలు రెండు, రేషన్ కార్డ్, ఎడ్యుకేషన్ క్వాలిఫికేషన్స్ జిరాక్స్ కాపీలను తీసుకురావాలని తెలుగు నాడు పాపడ్ యూనిట్, సబ్ రిజిస్టర్ ఆఫీస్ దగ్గర, కుమ్మర వీధి నందు సమర్పించి ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు 99 483 40 591, 9573 62 48 66, 86 39 78 53 48. అని కోరారు.

జగ్గయ్యపేట పాఠశాలను సందర్శించిన ఎంఈఓ

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని జగ్గయ్యపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశా ఖాధికారి పి.బాల భాస్కర రావు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఉదయం ప్రార్థన సమయానికి పాఠశాలకి చేరుకొని పాఠశాల పరిసరాలు, కిచెన్ గార్డెన్ మొదలగునవి పరిశీలించారు. అంతరం విద్యార్థులుతో తెలుగు,ఇంగ్లీషు చదివించడం, రాయించడం,చతుర్విద ప్రక్రియలు చేయించారు.ఈ కార్యక్రమంలో సిఆర్ఎంటి పాల్గొన్నారు.

యువతిపై కామాంధుడు లైంగిక దాడి

విశాలాంధ్ర-రేగిడి: రేగిడి ఆమదాలవలస మండలంలోని ఉణుకూరు గ్రామంలో యువతిపై కామాంధుడు దిబ్బ రాము లైంగిక దాడి పాల్పడిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు, యువతి తల్లి ఇచ్చిన సమాచారం మేరకు ఇంట్లో ఒంటరిగా ఉన్న యువతి నోట్లో గుడ్డలు కుక్కి లైంగిక దాడి యత్నానికి పాల్పడ్డాడు. యువతి కేకలు వేయడంతో చుట్టుప్రక్కల యువకులు వచ్చి కామాంధుడు దిబ్బ రాముని పట్టుకుని స్తంభానికి కట్టి దేహశుద్ధి చేశారు. తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు వచ్చి రామును అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు

త్వరలో జిల్లాలో అత్యాధునిక నైపుణ్య శిక్షణ

ఎస్ఎస్ఐపిఎల్‌తో నాక్ ఎంఓయు

అసిస్టెంట్ డైరెక్టర్ సుధాకర్

విశాలాంధ్ర-విజయనగరం: త్వరలో జిల్లాలో నైపుణ్య శిక్షణా కార్యక్రమాలను ప్రారంభిస్తామని నాక్ (నేషనల్ అకాడమీ ఆఫ్ కనస్ట్రక్షన్) జిల్లా సహాయ సంచాలకులు ఎం.సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. నిర్మాణ రంగంలో ప్రఖ్యాతి గాంచిన స్వింగ్ స్టేటర్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్‌తో ఇటీవలే ప్రభుత్వ నేషనల్ అకాడమీ ఆఫ్ కనస్ట్రక్షన్ (నాక్) ఎంఓయు జరిగిందని వెల్లడించారు. దీనిద్వారా తరగతి గదుల్లో సిద్ధాంత భోధనతోపాటు ప్రాజెక్టు సైట్‌లో ప్రాక్టికల్ శిక్షణ, అభ్యర్థులకు అధునాతన పరికరాలు, భద్రతా కిట్లు, రవాణా సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. అలాగే స్థానిక శిక్షకులను టిఓటిలుగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఈ శిక్షణ ద్వారా యువతను సర్టిఫైడ్ మిషన్ ఆపరేటర్లు, సాంకేతిక నిపుణులుగా రూపొందిస్తామని, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా వీరిని తీర్చిదిద్దుతామని సుధాకర్ తెలిపారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తం కావాలి

జిల్లా పంచాయతీరాజ్ అధికారి మల్లికార్జునరావు

విశాలాంధ్ర-భోగాపురం: సీజనల్ వ్యాధులు విస్తరించే అవకాశం ఉండటంతో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా పంచాయతీరాజ్ అధికారి డి. మల్లికార్జునరావు సూచించారు. శుక్రవారం మండలంలోని గుడివాడ గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహ ణపై ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా తగిన చర్యలు తీసుకోవాలని, మురుగు కాలువల్లో నీరు నిల్వ ఉండకుండా పంచా యతీలు జాగ్రత్తలు తీసు కోవాలని సూచించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచితేనే ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండగలరని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గాయత్రి, పంచాయతీ అధికారులు పాల్గొన్నారు. ..

మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ ని కలిసిన ఎమ్మెల్యే బేబీనాయన, చైర్మన్ రాంబర్కి శరత్

విశాలాంధ్ర-బొబ్బిలి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, హౌసింగ్ అర్బన్ డెవలప్మెంట్ శాఖామంత్రి పొంగూరు నారాయణని అమరావతిలో ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే. రంగారావు (బేబీ నాయన) బొబ్బిలి పట్టణ మున్సిపల్ చైర్మన్ రాంబర్కి శరత్ బాబు లు కలిసి పట్టణ అభివృద్ధి మరియు సమస్యల పరిష్కారానికి సహకరించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు.. ప్రధానంగా బొబ్బిలి పట్టణంలో రోడ్ల సమస్య, టిడ్కో గృహాల పంపిణీ మరియు ఏఐఐబి వాటర్ స్కీమ్ గురించి మంత్రి దృష్టికి తీసుకువెళ్లాగా సానుకూలంగా మంత్రి నారాయణ వీలైనంత త్వరగా ఈ సమస్యలను పరిష్కరించేలా చూస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

గణేష్ నవరాత్రి ఉత్సవాలకు అనుమతులు తప్పనిసరి

ఎస్ఐ లోకేష్ కుమార్

విశాలాంధ్ర-మెరకముడిదాం: మండలంలో బుధరాయవలస స్టేషన్ లో విలేకరులతో మాట్లాడుతూ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాల్లో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో సందర్భంగా మండపాల నిర్వాహకులు తప్పని సరిగా బుధరాయవలస పోలీస్ స్టేషన్ అనుమతులు తీసుకోవాలని ఎలాంటి రుసుము చెల్లించవలసిన అవసరం లేదని ఎస్ ఐ జె.లోకేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయక నవరాత్రులు యువత భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసు కోకుండా నిరంతరం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పెట్రోల్ చేపట్టు తామన్నారు. తప్పనిసరిగా వినాయక మండపంలో రోజు రాత్రి యువకులు నిద్రించాలని సూచించారు. కమిటీ సభ్యులకు ఫోన్ నెంబర్లు నిమజ్జనం తేదీ, ఏ వాహనంలో నిమజ్జనం చేస్తారనే విషయాలు పొందుపరచాలి. వినాయక నవరాత్రుల సందర్భంగా ఏదైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే తమకు సమాచారం అందించాలని అన్నారు. వినాయక మండపాల నిర్వాహకులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉందని తెలిపారు.

గణేష్ ఉత్సవాల నిర్వహణ, మండపాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి : ఎస్ఐ సన్యాసినాయుడు

విశాలాంధ్ర-డెంకాడ: డెంకాడ మండలంలోని గణేష్ మండపాలు, పందిళ్ళ ఏర్పాటుకు మండల పరిధిలో ప్రతీ ఒక్క గణేష్ విగ్రహానికి అనుమతులు తప్పనిసరిగా పొందాలి డెంకాడ ఎస్సై సన్యాసినాయుడు శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన గణేష్ మండపాల నిర్వహకులకు పాటించవలసిన నిబంధన నిబంధనలను తెలియజేశారు. గణేష్ మండపాల ఏర్పాటుకు ఎటువంటి చలానాలు చెల్లించనవసరం లేదు. ఈ నెల 27న జరగనున్న వినాయక చవితి పండుగ సందర్భంగా మండల పరిధిలో ప్రతీ ఒక్కరూ వినాయక ఉత్సవాలను, నవరాత్రులను గౌరవంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు, అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా పోలీస్ వారికి సహకరిస్తూ జరుపుకోవాలి. గణేష్ ఉత్సవాలు నిర్వహించబోయే వ్యక్తులు ముందుగా ఒక కమిటీగా ఏర్పడి, ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సింగిల్ విండో విధానంతో https://ganeshutsav.net క్లిక్ చేసి, నిర్దేశించిన అనుమతులు పొందవలెను సింగిల్ విండో విధానంతో ప్రజలు సులభంగాగణేష్ ఉత్సవాల నిర్వహణ, మండపాల ఏర్పాటు, ఊరేగింపులు, అనుమతులు పొందుతూ మండపాల ఏర్పాటుకు ఎటువంటి చలానాలు చెల్లించనవసరం లేదు అని తెలియజేశారు మండల లోని ప్రజలందరూ వినాయక చవితి పండుగను సుఖ సంతోషాలతో చేసుకోవాలని ఆకాంక్షించారు.

ఓటరు జాబితా పరిశీలన పకడ్బందీగా నిర్వహించాలి

విశాలాంధ్ర-విజయనగరం: త్వరలో జరగనున్న 34వ డివిజన్ ఉప ఎన్నికకు సంబంధించి క్షేత్రస్థాయిలో ఓటరు జాబితా పరిశీలించే కార్యక్రమాన్ని పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని సిబ్బందికి విజయనగరం నగరపాలక సంస్థ సహాయ కమిషనర్ కిల్లాన అప్పలరాజు ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 34 వ డివిజన్ సంబంధించి జరగనున్న ఉప ఎన్నికకు అవసరమైన సాఫ్ట్ వేర్ లో నిక్షిప్తమైన తాజా ఓటరు జాబితాను ప్రకటించే నిమిత్తం ముందస్తు చర్యలలో భాగంగా డివిజన్ లో ప్రతి ఓటరు యొక్క వివరాలను తెలుసుకొని ఓటరు జాబితా ప్రకారం ఓటర్లు ఉన్నారా లేదా అన్న విషయాన్ని తనిఖీ చేయాల్సి ఉందని అన్నారు. ఇందుకు సంబంధించి డివిజన్ స్థాయిలో ఓటరు జాబితా ప్రకారం వివరాలను నిర్ధారించుకొని, తుది నివేదిక సమర్పించాలని సిబ్బందికి ఆదేశించామన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ రమణమూర్తి, టిపిఓ అప్పల రాజు, టిపిఎస్ అనిత, ప్లానింగ్ సెక్రటరీలు, బూత్ లెవెల్ అధికారులు, సచివాలయ అడ్మిన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

వినాయక విగ్రహాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పనిసరి

విశాలాంధ్ర-రామభద్రపురం : ఈనెల 27న వినాయక చవితి పండగ సందర్భంగా వినాయక విగ్రహాల ఏర్పాటుకు ఆ కమిటీ కుర్రవాళ్ళు తప్పనిసరిగా పోలీసులు అనుమతి తీసుకుని విగ్రహాలను ఏర్పాటు చేయాలని బొబ్బిలి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నారాయణరావు శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్లో తెలిపారు. వేమన బ్యాంక్ విగ్రహాల ఏర్పాటు చేసేటప్పుడు గాని నిమజ్జనం చేసేటప్పుడు గాని డీజేలు పెట్టరాదని సూచించారు. కమిటీ కుర్రవాళ్ళు నిరంతరం వినాయకుడి వద్ద కచ్చితంగా ఉండాలని అన్నారు. ఊరేగించేటప్పుడు ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. ఊరేగింపు సమయంలో యువత జాగ్రత్త పాటించాలని కోరారు. మద్యం సేవించి ఊరేగింపు జరిగితే కమిటీ కుర్ర వాళ్లపై కేసులు నమోదు చేయవలసి వస్తుందని హెచ్చరించారు. ఊరేగింపు ఊరేగించేటప్పుడు ఒకరిపై ఒకరు రంగులు పూసుకోవడం ఒకరిని ఒకరునేట్టడం చేయకూడదని హెచ్చరించారు. ఏ ఒక్క సంఘటన జరిగిన కమిటీ ఏ బాధ్యత వహించాలని అన్నారు.

స్వయం ఉపాధి నైపుణ్యాలతోనే మహిళల్లో ఆర్థికాభివృద్ధి

విశాలాంధ్ర-గరివిడి : స్వయం ఉపాధి నైపుణ్యాలతోనే, మహిళల్లో ఆర్థిక అభివృద్ధి సాధ్యపడు తుందని చేతువృత్తుల స్వయం ఉపాధి నైపుణ్య శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో ప్రోగ్రాం ఇన్చార్జ్ ధర్మవరపు ప్రసాద్ రావు అన్నారు. ఏపీ మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్ప్రైజెస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో, త్రేడ్జ్ సమాచార సాంకేతిక సంస్థ సౌజన్యంతో, టైలరింగ్, ఫుడ్ ప్రాసెసింగ్, బ్యూటీషియన్, డైరీఫారం, వంటి వృత్తి ఉపాధి నైపుణ్యాలపై 20 రోజులు పాటు జరిగిన శిక్షణ కార్యక్రమం శుక్రవారం ముగిసింది. ఈ శిక్షణా తరగతుల ద్వారా పెంపొందించుకున్న నైపుణ్యాల ఆధారంగా,శిక్షణ పొందిన మహిళలందరూ వ్యాపారవేత్తలుగా, చిన్న మధ్య తరహా పారిశ్రామికవేత్తలుగా, ఎదగాలని ప్రోగ్రాం ఇన్చార్జి ప్రసాద్ రావు అన్నారు. ఈ సందర్భంగా టైలరింగ్ తదితర కోర్సుల ట్రైనర్ వాండ్రంగి రమాదేవి, కో-ఆర్డినేటర్ లక్ష్మి, ప్రోగ్రాం ఇన్చార్జి ప్రసాద్ రావులను, ఘనంగా సత్కరించారు. స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకొని కుటుంబ ఆర్థిక అవసరాలను తీర్చిదిద్దడంలో తామంతా భాగస్వాములను కాగలమన్న ఆత్మవిశ్వాసం ఈ శిక్షణ తరగతుల ద్వారా పెంపొందించుకోగలిగామని, శిక్షణ పొందిన పలువురు మహిళలు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు.

వినాయక విగ్రహాలు నిలపడానికి పోలీసుల అనుమతి పొందాలి

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో వినాయక విగ్రహాలను నిలపడానికి 33 గ్రామ పంచాయితీలలో కమిటీలు తప్పనిసరిగా ఉండాలని బొబ్బిలి రూరల్ సిఐ ఒక ప్రకటనలో విలేకర్ల తో మాట్లాడుతూ తెలిపిన వివరాలు మేరకు వినాయక విగ్రహాలు నిలుపడానికి (కమిటీ) తప్పనిసరిగా పోలీసుల అనుమతి పొందాలని, విగ్రహాలు నిలుపడానికి వివాదాస్పద స్థలాలు, ట్రాఫిక్ అంతరాయం కలిగించు విధముగా ఉండే స్థలాలను ఎంచుకోరాదు అని తెలిపారు. వినాయక విగ్రహాల వద్దగాని, లేదా నిమర్జనం రోజున గాని ఎలాంటి డీజే లు, డ్యాన్స్ ప్రోగ్రాములు నిర్వహించకూడదు అని, వినాయక విగ్రహాల వద్ద గాని, నిమర్జనం రోజున గాని ఎలాంటి రంగులు ఇతరుల పై చల్లరాదు అని టపాసులు కాల్చరాదు అని సూచించారు. నిమర్జనం వీలైనంత వరకు చీకటి పడకముందే పూర్తి చేయవలెను అని, నిమర్జనానికి పోయేటపుడు ట్రాఫిక్ అంతరాయం కలిగించకుండా నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకొనవలెను అని తెలిపారు. విగ్రహ ప్రతిష్టకు విద్యుత్ శాఖ ఇంజనీర్లచే అనుమతి పత్రము తీసుకుని తాత్కాలిక విద్యుత్ సరఫరా ఏర్పాట్లు చేసుకొనేటప్పుడు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకొనవలెను అని, విగ్రహాల వద్ద నోట్ బుక్ (పాయింట్ బుక్) తప్పక ఉండవలయునని, పోలీసు వారు తనిఖీకి వచ్చినప్పుడు నోట్ బుక్ చూపించవ లయును అని సూచించారు. బీటు పోలీసు వారు అందులో సంతకము చేయవలెను అనీ , నిమజ్జనం రోజు, ఊరేగింపుకు వాడే వాహనాలకు ముందస్తు అనుమతి తీసుకుని, వాహనాలు తనిఖీ అయిపోయిన తరువాత ఊరేగింపు మొదలు పెట్టవలెను అని తెలిపారు.అలాగే ఈ వినాయక మండపాలకు online పర్మిషన్ తీసుకోవాలి.అందు కోసం https:// Ganeshutsav.net website లో నిర్దేశించిన అనుమతులు పొందాలి అని ఎలక్ట్రసిటీ ,ఫైర్, మున్సిపాలిటీ/పంచాయితీ మరియు పోలీస్ పర్మిషన్ తీసుకోవాలి అని ఇలా పై సూచనలను తప్పనిసరిగా పాటించి వినాయక చవితి పండుగ ఉత్సవములు ప్రశాంతంగా జరగడానికి ప్రతి ఒక్కరూ సహకరించ వలసిందిగా బొబ్బిలి రూరల్ పోలీసు వారు కె.నారాయణ రావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఘనంగా మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-గజపతినగరం : గజపతినగరంలో మెగాస్టార్ చిరంజీవి 70వ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రత్యేకమైన స్టాలిన్ సినిమాను స్థానిక గంగరాజు కళామందిర్ లో ప్రదర్శించారు. అలాగే అభిమానుల సమక్షంలో కేక్ కట్‌చేసి పంచిపెట్టారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు పండ్లు రొట్టెలు బిస్కెట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు చిరంజీవి అభిమాని భూర్లి రాము, పైల మహేష్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కలిగి పండు మరియు అభిమానులు పాల్గొన్నారు.

భర్తవానిపాలెంలో 35 పశువులకు వైద్య సేవలు

డాక్టర్ కోరాడ గాయత్రి

విశాలాంధ్ర-వేపాడ: మండలం లోని భర్తవానిపాలెం గ్రామంలో పశువులకు ఉచిత పశు ఆరోగ్య గర్భ కోశ వ్యాధుల చికిత్సా శిబిరం నిర్వహించి ఉచితంగా వైద్యశాల అందించడం జరిగిందని మండల పశు వైద్యాధికారిని డాక్టర్ కోరాడ గాయత్రి అన్నారు.ఈ చికిత్సా శిబిరంలో 35 పశువులకు వైద్య సేవలు అందించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.అలాగే శిబిరంలో రైతులకు పశువులు ఈనిన వెంటనే తీసుకోవాల్సిన జాగ్రత్తలు,ముర్రు పాలును అప్పుడే పుట్టిన పెయ్యలకు, దూడలకు పట్టడం వలన కలిగే లాభాలు,వర్షాకాలంలో పశువులు జీవాల యాజమాన్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పశుగ్రాస పెంపకం వలన కలిగే లాభాలు మీద అవగాహన కల్పించారు.ఈ ఉచిత పశు వైద్య శిబిరంలో వేపాడ పశువైద్య సిబ్బంది, పశుసంవర్ధక సహాయకులు పాల్గొన్నారు.

మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా ప్రజల్లో చైతన్యం 1500 మట్టి విగ్రహాలు పంపిణీకి సిద్ధం

హరిత సొసైటీ వ్యవస్థాపకులు హరిబాబు



విశాలాంధ్ర-వేపాడ:పర్యావరణ పరిరక్షణ కు ప్రాధాన్యతనిస్తూ హరిత సొసైటీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం చేపడుతున్నామని హరిత సొసైటీ వ్యవస్థాపకులు ఆర్.హరిబాబు అన్నారు. శుక్రవారం సింగరాయి, జగ్గయ్యపేట, ఉసిరి గ్రామాలకు మట్టి విగ్రహాలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ (పీఓపీ)తో తయారైన విగ్రహాలు నేల, నీరు, వాయు కాలుష్య కారకాలు కావడంతో,ఈ కార్యక్రమం ద్వారా సహజసిద్ధమైన మట్టితో తయారైన వినాయక విగ్రహాలను ఉచితంగా ప్రజలకు అందజేస్తూ అవగహన కలిగిస్తున్నామన్నారు. దీని ద్వారా నీటి వనరుల్ని, జీవావరణాన్ని రక్షించడమే కాకుండా గ్రామీణ మహిళలకు, కళాకారులకు ఉపాధి కల్పించడమే హరిత సొసైటీ ప్రధాన లక్ష్యం అన్నారు.ఈ కార్యక్రమంలో హరిత సొసైటీ ఉపాధ్యక్షులు చల్లా త్రినాథ్, సభ్యులుఎమ్.అప్పలనాయుడు, ఆర్.భవాని, ఎం.గణేష్, కె.మహేష్, గ్రామస్తులు గేదెల అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

మంచి సందేశాత్మక చిత్రం

'యూనివర్సిటీ' : మాజీ ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర-బొబ్బిలి: పట్టణంలో టిబిఆర్ థియేటర్లో శుక్రవారం ఒక సాధారణ వ్యక్తిలా మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు సినిమా చూసారు. శుక్రవారం దర్శకుడు ఆర్ నారాయణ మూర్తి దర్శకత్వం వహించిన యూనివర్సిటీ సినిమా రాష్ట్రవ్యాప్తంగా విడుదలైన సందర్భంగా ఎమ్మెల్యే శంబంగి థియేటర్కు వెళ్లి నాయకులతో కలిసి సినిమా చూసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్ నారాయణ మూర్తి యూనివర్సిటీ సినిమా ద్వారా సమాజానికి మంచి సందేశాన్ని అందించారని కొనియాడారు. ప్రస్తుతం సమాజంలో ప్రభుత్వ రాజకీయ వ్యవస్థలు ఎలా భ్రష్టు పట్టుకుపోతున్నాయో కళ్లకుట్టినట్లుగా చూపించారని తెలిపారు. మరి ముఖ్యంగా చెప్పాలంటే విద్యా వ్యవస్థలో విద్యార్థులకు వాళ్ల తల్లిదండ్రులకు ఎదురవుతున్న సమస్యలను క్లుప్తంగా సినిమా ద్వారా వాళ్లకు అర్థమయ్యే రీతిలో నారాయణ మూర్తి దర్శకత్వం వహించి సినిమాను చాలా బాగా చూపించారని ఆయనకు అభినందనలు తెలిపారు.

ఏఎస్ఐ వాహనాలు తనిఖీ

విశాలాంధ్ర-తెర్లాం : మండల కేంద్రంలో బొబ్బిలి రాజాం జాతి రహదారిపై తెర్లాం ఎస్సై ఆదేశాల మేరకు ఏఎస్ఐ భాస్కరరావు తన సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేసి ఎటువంటి పత్రాలు లేని వాహనాలకు ఆన్లైన్ ఫైల్ వేయడం జరుగుతుందన్నారు అలాగే మద్యం తాగి డ్రైవింగ్ చేసిన మైనర్ బాలులు డ్రైవింగ్ నిర్వహించిన చట్ట ప్రకారం నేరం అన్నారు లైసెన్సున్న వాహనదారుడుపై కేసు నమోదు చేసి ఫైన్లు వేయడం జరుగుతుందని ఆయన మాట్లాడుతూ శుక్రవారం కేసులు నమోదు చేస్తుండగా విలేకరులతో తెలిపారు.

విద్యాసమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-భోగాపురం: మండలంలోని విద్యా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయం వద్ద విద్యార్థులు ఆందోళన చేశారు.ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ బీసీ చిన్న పిల్లల హాస్టల్‌కు సొంత భవనం లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయంబర్స్‌మెంట్, విద్యా వందన నిధులు తక్షణమే విడుదల చేయాలని కోరారు. భోగాపురం కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, నియోజకవర్గంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, అలాగే మండల కేంద్రంలో ప్రభుత్వ కాలేజీ హాస్టల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఆగస్టు 25న విజయనగరంలో జరగబోయే చలో కలెక్టరేట్ ఉద్యమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

లభించని వ్యక్తి ఆచూకీ...!

విశాలాంధ్ర-బొబ్బిలి: మండలం లోని ఎం.బూర్జవలస చెరువు లో గుర్తు తెలియని వ్యక్తి దూకేశాడు. చెరువులో ఒక వ్యక్తి దూకడం చూసిన మహిళా రైతు బి.సన్యాసమ్మ గ్రామ యువకులకు చెప్పడంతో జి.అప్పల నాయుడు, నూకరాజు, సత్యనారాయణ, రమేష్ గాలించినప్పటికి మృతదేహం లభ్యం కాలేదు. దీంతో పట్టణ సిఐ కె.సతీష్ కుమార్ కు సమాచారం ఇవ్వడంతో ఎస్ఐ రమేష్, ఏఎస్ఐ సన్యాసిరావు, అగ్నిమాపక సిబ్బంది చెరువు వద్దకు చేరుకుని స్థానికులతో గాలింపు చర్యలు చేపట్టినప్పటికి మృతదేహం లభ్యం కాకపోవడంతో పోలీసులు, అగ్నిమాపక అధికారులు వెనుదిరిగారు.

ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

కిమిడి మల్లిక్ నాయుడు

విశాలాంధ్ర-చీపురుపల్లి: ప్రజా సమస్యలను పరిష్కారం చేయడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్మణ్ తెలుగుదేశం పార్టీ కార్యదర్శి కిమిడి మల్లికినాయుడు అన్నారు. శుక్రవారం నాడు చీపురుపల్లి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా చీపురుపల్లి నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాల ప్రజల నుంచి వచ్చిన వినతులను ఆయన స్వీకరించారు. అనంతరం సంబంధిత అధికారులతో చర్చించి సమస్యల పరిష్కారానిక కృషి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధిష్టానం పిలుపుమేరకు స్థానిక శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు సారాద్యంలో ప్రజాదర్బార్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ, వారికి అండగా నిలవడమే మన తెలుగుదేశం ప్రభుత్వ లక్ష్యం అని ఆయన వివరించారు. కార్యక్రమంలో చీపురుపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు రౌతు కామునాయుడు, మాజీ ఆర్ఎస్ఎస్ చైర్మన్ దన్నాన రామచంద్రుడు, ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు, గరివిడి మండలం నాయకులు పైన బలరాం, ఆరిపాక సురేష్, తదితరులు పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవాల నిర్వహణకు మండపాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి

ఎస్సై నారాయణరావు

విశాలాంధ్ర-గుర్ల: గణేష్ మండపాలు, పందిళ్ళ ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరిగా పొందాలన్న ఎస్సై పి.నారాయణరావు అన్నారు.గణేష్ మండపాల ఏర్పాటుకు ఎటువంటి చలానాలు చెల్లించనవసరం లేదని స్పష్టం చేశారు.ఈ నెల 27న జరగనున్న వినాయక చవితి పండుగ సందర్భంగా జిల్లాలో ఏర్పాటు చేసుకొనే గణేష్ పందిళ్ళు, మండపాలు ఏర్పాటుకు తప్పనిసరిగా అనుమతులు పొందాలనిగణేష్ ఉత్సవాలు నిర్వహించబోయే వ్యక్తులు ముందుగా ఒక కమిటీగా ఏర్పడి, ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సింగిల్ విండో విధానంతో https://ganeshutsav.net క్లిక్ చేసి, నిర్దేశించిన అనుమతులు పొందాలన్నారు. సింగిల్ విండో విధానంతో ప్రజలు సులభంగా గణేష్ ఉత్సవాల నిర్వహణ, మండపాల ఏర్పాటు, ఊరేగింపులు, నిమర్జనంకుఅనుమతులు పొందవచ్చునని జిల్లా ఎస్పీ తెలిపారు. మండపాల ఏర్పాటుకు ఎటువంటి చలానాలు చెల్లించనవసరం లేదని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ స్పష్టం చేసారు అన్నారు.

యువత సన్మార్గంలో నడుచుకోవాలి

సిఐ అశోక్ కుమార్

విశాలాంధ్ర-రాజాం: శుక్రవారం సాయంత్రం రాజాం పట్టణ పరిధిలో గల కాకర్లవీధిలో రాజాం పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.అశోక్ కుమార్ మహిళలకు, విద్యార్థులకు, పెద్దలకు యువకులను ఉద్దేశించి పలు సూచనలు చేశారు. ముఖ్యంగా సైబర్ నేరాల గురించి వివరించారు, పరిచయంలేని క్రొత్తవ్యక్తులను గమనించి వారి ఆచూకీ పోలీసువారికి తెలియపరచమన్నారు. అదేవిధంగా మత్తు పదార్థాలకు బానిస కాకుండా ఉండాలని, మహిళలకు పిల్లలను క్రమశిక్షణగా పెంచమని అందరూ పొగాకు ఉత్పత్తులు వాడవద్దని, వాటి ద్వారా క్యాన్సర్ బారిన పడుకుంటా జాగ్రత్త పడాలని శుభ్రమైన నీరు, పోషకాహారము ఆకుకూరలు, కాయగూరలు తీసుకొని ఆరోగ్యవంతంగా ఉండాలని తగు సూచనలు చేశారు.

విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ గా పార్వతీ బాధ్యతలు

విశాలాంధ్ర-రాజాం: విజయనగరం జిల్లా తెదేపా విశ్వబ్రాహ్మణ బీసీ సాధికారిక కమిటీ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముగడ శ్రీను, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన కమ్మరి పార్వతికి శుభాకాంక్షలు శుక్రవారం తెలిపారు. విశ్వబ్రాహ్మణ సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో విశ్వబ్రాహ్మణుల పంచవృత్తులకు స్వర్ణయుగం మొదలయ్యిందని, కులవృత్తులను ప్రోత్సహించేందుకు సీఎం గతంలో ఎన్నో సంస్కరణలు తెచ్చారని, నేడు మళ్లీ విశ్వబ్రాహ్మణ కులవృత్తులకు మంచి రోజులు వచ్చాయని అన్నారు.

రాజాంలో 6 బార్లకు దరఖాస్తులు స్వీకరణ

విశాలాంధ్ర-రాజాం : రాష్ట్ర వ్యాప్తంగా 2025-28 సంవత్సరం లకు గాను నూతన బార్ పాలసీ ని విడుదల చేయడం అయినదని జిల్లా మద్య నిషేధ మరియు అబ్కారి శాఖ అధికారి శ్రీనాధుడు తెలిపారు. ఈ బార్ పాలసీ లో భాగంగా రాజాం నగర పంచాయతీ లో 6 (ఆరు) బార్లను నోటిపై చేసినట్లు తెలిపారు. వీటిలో 1 (ఒకటి) బార్ కళ్ళు గీత కులాలకు 50% రాయితితో కేటాయించడమైనది . నూతన బార్లకు దరఖాస్తు చేసుకునే వారు 26 లోగా దరఖాస్తు చేసుకోవాలని మరియు గీత కులాల వారికి కేటాయించిన బార్ నకు 29 లోగా దరఖాస్తు చేసుకోవాలి. విజయనగరం లో 28 మరియు 30 తేదీల్లో లాటరీ పద్ధతిలో ఎంపిక చేస్తారు. ఆసక్తి కలవారు నాన్ రిఫండబుల్ ఫీ రూ. 5,00,000-00 మరియు ప్రాసెసింగ్ ఫీ రూ. 10,000-00 చెల్లించవలెను పూర్తి వివరాలకు ప్రొహిభిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ - రాజాం నందు గానీ లేదా జిల్లా మద్య నిషేధ మరియు అబ్కారి శాఖ అధికారి కార్యాలయం లో ఈఫోన్ నెంబర్లు 9000248926 సంప్రదించగలరు అని తెలిపారు.

వ్యక్తి అనుమానాస్పద మృతి

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో కవిరాయనివలస గ్రామం లో బిసిఏ కి చెందిన జమ్మల శంకరరావు(50) (తండ్రిరాము), గ్రామ సమీపం లోని తోటపల్లి కాలువలో బహిర్భూమికి వెళ్లి ప్రమాదవశాత్తు కాలువలో పడి మరణించారు. స్థానిక ప్రజలు పోలీస్ వారికి ఇచ్చిన సమచారం మేరకు తెర్లాం తహశీల్దార్ హేమంత్ కుమార్, స్థానిక ఎస్ ఐ సాగర్ బాబు తన సిబ్బంది తో ఘటన స్థలానికి వచ్చి పరిశీలించారు.పోలీస్ లు ఈ విషయమై కేసు నమోదు చేసి ప్రమాదవశాత్తు మరణించారా లేదా ఇంకేవైన కారణాలు ఉన్నాయా అని విచారణ నిర్వహిస్తున్నారు.

మానవతా శాంతి ర్యాలీ, డీజే సౌండ్ పై అవగాహన ర్యాలీ



విశాలాంధ్ర-రాజాం : శుక్రవారం సాయంత్రం మానవత, రాజాం శాఖ మరియు వికాస తరంగిణి ఆధ్వర్యంలో మానవత ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శాంతి ర్యాలీ మరియు డిజె సౌండ్ అవగాహన ర్యాలీ నీ వివిధ స్వచ్ఛంద సంస్థలు సభ్యులు, డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాల విద్యార్థులు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, సన్ స్కూల్, విద్యానికేతన్ స్కూలు విద్యార్థులతో రాజాం సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.అశోక్ కుమార్ ఆధ్వర్యంలో, మానవతా చైర్మన్ కొత్త సాయి ప్రశాంత్ కుమార్, అధ్యక్షులు బి వి అచ్యుత కుమార్ , డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ స్వప్న హైందవి, నీలకంఠేశ్వర యాదవ్, పెంకి చైతన్యకుమార్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ షణ్ముఖరావు, గట్టి పాపారావు, చీమకుర్తి ప్రసాదు, సూర్యారావు లెక్చరర్, గర్లంకి శ్రీను, మొదలగు వాళ్లు పాల్గొన్నారు. విద్యార్థులు డిజె సౌండ్ వద్దు అంటూ, ప్రపంచ శాంతి వర్ధిల్లాలి అంటూ, ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో నాలుగు మొక్కలను అశోక్ కుమార్ మరియు అందరు సభ్యుల సమక్షంలో నాటడం జరిగింది.

సేవకు ప్రతిరూపం మెగాస్టార్ చిరంజీవి

- జిల్లా చిరంజీవి యువత ఆధ్వర్యంలో ఘనంగా మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలు
- కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించిన గురాన అయ్యలు
- జిల్లా చిరంజీవి యువత ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్: మాజీ రాజ్యసభ సభ్యులు, ప్రముఖ సినీనటులు, పద్మవిభూషణ్ మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలను విజయనగరం జిల్లా చిరంజీవి యువత, అంజనీపుత్ర చిరంజీవి ప్రజా సేవాసంఘం & బ్లడ్ డోనర్స్ క్లబ్ మరియు అంజనీపుత్ర వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం స్థానిక ఎస్.సి.ఎస్. థియేటర్ లో జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు త్యాడ రామకృష్ణారావు(బాలు) నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన జనసేన సీనియర్ నాయకులు గురాన అయ్యలు కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అయ్యలు మాట్లాడుతూ అన్నిదానాల్లో కన్నా రక్తదానం మహాగొప్ప దానమని, ప్రేమే లక్ష్యం, సేవేమార్గం అనే సిద్ధాంతాన్ని అలవర్చుకున్న, సేవకు ప్రతిరూపమైన మెగాస్టార్ చిరంజీవి బాటలోనే మెగాభిమానులు ఇటువంటి రక్తదాన, నేత్రధానం వంటి పలుసేవలు చేయటం సమాజానికి ఎంతోమందికి ఆదర్శమని, వారోత్సవాల పేరున రోజుకో సేవా కార్యక్రమం చేసిన అంజనీపుత్ర చిరంజీవి యువతను అభినందించారు. అనంతరం ఉత్తరాంధ్ర రీజనల్ వీరమహిళా కోఆర్డినేటర్ తుమ్మిలక్ష్మి రాజ్, ఎ.ఎం.సి. వైస్ చైర్మన్ బొబ్బాది చంద్రునాయుడు, జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు త్యాడ రామకృష్ణారావు(బాలు) మాట్లాడుతూ అఖిల భారత చిరంజీవి యువత వ్యవస్థాపకులు రవణం స్వామి నాయుడు ఇచ్చిన పిలుపుమేరకు మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వారోత్సవాలు నిర్వహించామని,చిరంజీవి, పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లటమే లక్ష్యంగా ముందుకెళ్తామని తెలిపారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్ వారి సౌజన్యంతో బ్లడ్ బ్యాంక్ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి నేతృత్వంలో, టెక్నీషియన్లు సుధాకర్, మోహనకృష్ణ సేవలందించిన ఈ శిబిరంలో పలువురు అభిమానులు రక్తదానం చేసారు. ఈ కార్యక్రమంలో థియేటర్ మేనేజర్ టి. శ్రీనివాసరావు, జనసేన ఝాన్సీ వీరమహిళలు మాతా గాయత్రి,దేవర పద్మ, సీనియర్ మెగాభిమానులు కెల్ల కృష్ణ,పత్తిగిల్ల వెంకటరావు,నేరుడుబిల్లి చిన్న, శీరకుమార్, సరాల కృష్ణ,అంజనీ పుత్ర చిరంజీవి యువత, జిల్లా చిరంజీవి యువత, మరియు జనసేన యువ నాయకులు పిడుగు సతీష్,లాలిశెట్టి రవితేజ, కొయ్యాన లక్ష్మణ్ యాదవ్, లోపింటి కళ్యాణ్,ఎంటి రాజేష్, పవన్,రౌతు కుమార్, శంకర్, సూరిబాబు, నాగరాజు, శ్రీనివాస్,రమేష్,వెంకటేష్, శ్రీను, ప్రసాద్,భారీగా మెగాఫ్యామిలీ అభిమానులు, జనసైనికులు పాల్గొన్నారు.